క్లుప్తంగా

బాణసంచా విక్రయానికి అనుమతి తప్పనిసరి


బాణసంచా టెంట్‌ను తొలగిస్తున్న ఎస్‌ఐ

నాగలాపురం: అనుమతి లేకుండా టపాకాయలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్ప వని ఎస్‌ఐ సునీల్ అన్నారు. ఈ మేరకు దీపావళి పండుగను పురస్కరించుకుని పట్ట ణంలోని స్థానిక యూనియన్ బ్యాంకు వద్ద పో లీసులు అనుమతి లేకుండా టపాకాయలు విక్రయిస్తున్నారని సమాచారం అందడంతో ఎస్‌ఐ సునీల్ తన సిబ్బందితో వెళ్లి పరిశీలించి, అనధికారికంగా వేసిన టెంట్‌ను తొలగించామన్నారు.

చేతుల శుభ్రతతో ఆరోగ్యం


చార్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి: చేతులను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉందామని విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ లక్ష్మి అన్నారు. శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు, తరువాత మల విసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు. హెచ్‌ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచే చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. టీచర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఆర్టీఐ కమిషనర్


ఆలయం వద్ద చావాలి సునీల్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామివారిని శనివారం ఆర్టీఐ కమిషనర్ చావాలి సునీల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణగోపురం వద్ద ఆలయాధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆశీర్వచనం పలికి, స్వామి అమ్మవార్లజ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, ఏపీఆర్వో రవి, డిటీ అనిల్, వీఆర్వో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమికి పట్టాలివ్వాలి

నారాయణవనం: మండలంలోని వెత్తలతడుకు దళితవాడ పేదలకు సమీపంలోని సాగుభూమికి పట్టాలను ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. 20 ఏళ్లుగా వంద ఎకరాల ప్రభుత్వ భూమి సాగు చేసుకుంటున్న 100 కుటుంబాలుకు ఆ భూమి పట్టాలు ఇవ్వలేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు విమర్శించారు. శనివారం వెత్తలతడుకు భూ పోరాట కేంద్రాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్దన్, సీఐటీయూ నేతలు వెంకటేష్, మునిశంకర్, బాధిత రైతుల కుటుంబాలతో కలిసి నాగరాజు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ సెటిల్మెంట్‌తో జారీ చేసిన ఆర్డర్‌ను కేవలం కొందరికి మాత్రమే అమలు పరచిన ఫారెస్ట్ అధికారులు సాగు చేసుకుంటున్న దళితులపై కేసులు నమోదు చేస్తూ, పైశాచిక ఆనందం పొందుతున్నారని విమర్శించారు. దాసరి జనార్దన్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సమస్యపై దృష్టి సారించకపోవడం శోచనీయ మన్నారు. సీఐటీయూ, సీపీఎం నాయకులు, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జగనన్నతో కలసి పోరాడతాం

- భారీగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు
- శ్రీకాళహస్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులు


విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

శ్రీకాళహస్తి: జగనన్నతో కలిసి పోరాటం చేయడానికి తామంతా సిద్ధమని వైఎస్సార్ సీపీ శ్రేణులు, కార్యకర్తలు ఉద్ఘాటించారు. పట్టణంలోని సరస్వతి ఆడిటోరియంలో శనివారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి నాలుగు మండలాల నుంచి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చా రు. బియ్యపు మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం


డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు నమోదు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

, వైఎస్సార్ సీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ శ్రేణుల భారీ సంఖ్యలో తరలివచ్చి, తమ సమస్యలను విన్నవించారు. గ్రామాల్లో వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులు, ఆగడాలను సమావేశంలో నేతల దృష్టికి తెచ్చారు. అయి నా జగనన్నతో ప్రయాణించడానికి సిద్ధంగా ఉన్నా మని వారు ప్రకటించారు. ఇల్లు పోయిన వారు, అక్రమ కేసులో ఉన్నవారు, దాడుల్లో గాయపడిన వారు ప్రతి ఒక్కరూ కూడా తమకు జరిగిన అన్యా యాలను డిజిటల్‌బుక్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు జరుగుతున్న అన్యాయాలు ఎత్తి చూపి దానిపై పోరాటం చేసేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సమావేశంలో నేతలు పిలుపునిచ్చారు. ఇప్పటికే ప్రతి నెలా ఒక ఆదివా రం సమావేశమై సమస్యలపై పోరాటం చేయడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వక్తలు ఇచ్చిన పిలుపునకు అందరూ సానుకూలంగా స్పందించారు. రాబోయే కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్ని కష్టాలు వచ్చినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అందరూ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, జగనన్నకు అండగా ఉండి శ్రీకాళహస్తిలో పార్టీ బ లోపేతానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి కార్యకర్త తమకు జరుగుతున్న అన్యాయాలు, ప్రజ లకు జరుగుతున్న ఇబ్బందులను డిజిటల్‌బుక్‌లో నోట్ చేసుకుంటామని ఈ సందర్భంగా విన్నవించుకున్నారు. అనంతరం అల్పాహా ర విందుతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఓడూరు గిరిధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, బత్తె సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఏర్పేడు మండల ఇన్‌చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి, ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు కోగిలి సుబ్రహ్మణ్యం, రేణిగుంట మండల అధ్యక్షుడు గంగారి రమేష్, ఎంపీపీ హరిప్రసాద్ రెడ్డి, కోవి చంద్రయ్య నాయుడు, రేణిగుంట సర్పంచ్ నగేష్, రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, రసూల్, వడ్ల తంగాల్ బాలాజీ, ప్రసాద్ రెడ్డి, మున్నా రాయల్, యువజన విభాగం మండల అధ్యక్షుడు సురావారి సురేష్, గోర, ఉత్తరాజి శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, ఢిల్లీ బాబు, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, మునికృష్ణారెడ్డి, డాక్టర్ శంకర్ పాల్గొన్నారు.


ధన్వంతరికి పూజలు చేస్తున్న నాయకులు

శాస్త్రోక్తంగా తైలాభిషేకం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని శనీశ్వర స్వామివారికి శనివారం తైలాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం జరిపారు. అనంతరం స్వామివారికి విశేషాలంకరణ చేశారు. విశేష పూజలు నిర్వహించి, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ


హరిప్రసాద్

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐగా హరిప్రసాద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐ విశ్వనాథనాయుడు గత నెల 30వ తేదీన ఉద్యోగ విరమణ చేశారు. హరిప్రసాద్ తిరుపతిలోని ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌లో పని చేస్తూ, బదిలీపై వచ్చారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ఇసుక అక్రమణ రవాణా, మద్యం బెల్టుషాపులు నియంత్రించి, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తానన్నారు.

వైభవంగా ఊంజల్ సేవ


ఉభయ నాంచారులతో కల్యాణ వెంకన్న

నారాయణవనం: పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామివారికి శనివారం సాయంత్రం ఊంజల్ సేవ ఘనంగా నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవతో ఆలయాన్ని తెరిచిన అర్చకులు నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. సాయంత్రం తిరుచ్చి వాహనంపై శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారిని కొలువు దీర్చి, ఊంజల్ మండపంలో గంట పాటు నిర్వహించిన ఊంజల్‌సేవ చేశారు.

ఎంపీ గురుమూర్తి, నూకతోటితో పుదుకుప్పం నేతలు భేటీ


ఎంపీ గురుమూర్తిని కలిసిన పుదుకుప్పం వైఎస్సార్‌సీపీ నేతలు


వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌తో నాయకులు

సత్యవేడు: తిరుపతి ఎంపీ గురుమూర్తి, వైఎస్సార్ సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్‌ను ఆ పార్టీ పుదుకుప్పం నేతలు శనివారం కలిశారు. ఈ సందర్భంగా నాయకులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. నేతలను కలిసిన వారిలో ఆంబాకం ఎంపీటీసీ సభ్యుడు విడి శరవణన్, ఎస్‌కే ధనపాల్ రెడ్డి, కేశవన్ బాబురెడ్డి, లోగభిరామన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పరామర్శ

శ్రీకాళహస్తి: మండలంలోని పుల్లారెడ్డికండ్రిగలో పాగల నాగమోహన్‌రెడ్డి అనే వ్యక్తి ఆకస్మికంగా శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అక్కడికి చేరుకుని, మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, యుగంధర్ రెడ్డి, చంద్రారెడ్డి, శివారెడ్డి తదితరులున్నారు.

కోర్టు భవన నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న చిత్తూరు జిల్లా జడ్జి అరుణాసారిక

సత్యవేడు: పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణానికి తెలుగుగంగ కాలువ సమీపంలో ప్రభుత్వ స్థలాన్ని జిల్లా జడ్జి అరుణాసారిక పరిశీలించారు. శనివారం చిత్తూరు జిల్లా జడ్జి అరుణా సారిక, స్థానిక కోర్టు జడ్జి వెంకటనాగరాజు, డీఎస్ఎస్ఏ కార్యదర్శి భారతితో కలసి సత్యవేడు పంచాయతీలోని సర్వే నంబర్ 274–1లో 3.50 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తాత్కాలికంగా కోర్టు నిర్వహణకు ఎన్టీఆర్ వికాస కేంద్రం భవనాలను పరిశీలించారు. అంతకు ముందు కమ్యూనిటీ వైద్యశాలలో పరిశీలించారు. ఎన్టీఆర్ వికాస కేంద్రం భవనం తాత్కాలికంగా కోర్టు ఏర్పాటుకు అనుగా ఉన్నట్లు జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజశేఖర్, సీఐ మురళీ నాయుడు, ఎస్‌ఐ రామస్వామి, సత్యవేడు కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరకంబాడిలో స్వచ్ఛాంధ్ర


కరకంబాడిలో ర్యాలీ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

రేణిగుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీలో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యంపై స్థానికులకు అవగాహన కల్పిస్తూ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. శుభ్రతతో వ్యాధులు దూరం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవిచంద్ర, డిప్యూటీ ఎంపీడీఓ ప్రభురావు, కార్యదర్శి రమేష్ బాబు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకర జీవనం


ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: మానవాళి మనగడకు వాతావరణంలోని వాయువుల్లో ఆక్సిజన్ చాలా అవసరమని, స్వచ్ఛమైన గాలితో ఆరోగ్యకర జీవనం లభిస్తుందని మండల ఆరోగ్య అధికారి వెంకటేశులు తెలిపారు. పీహెచ్‌సీలో ఆయన సిబ్బందితో కలసి స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకర జీవనం అనే అంశంపై ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణంలో నైట్రోజన్, హైడ్రోజన్, హీలియం, మిథైన్, క్రిప్టాన్, ఆర్గాన్, జినోన్, ఆక్సిజన్, కార్బన్‌డైయాక్సైడ్, నియోన్ ఉంటాయని తెలిపారు. అందులో నైట్రోజన్ 78 శాతం, ఆక్సిజన్ 16 శాతం ఉంటుందని, మనవ శరీరానికి ఆక్సిజన్ సమృద్ధిగా అందితేనే ఆరోగ్యం ఉంటామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు


మహిళలతో మాట్లాడుతున్న ఎంపీడీఓ వెంకటరత్నమ్మ

బుచ్చినాయుడుకండ్రిగ: ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని ఎంపీడీఓ వెంకటరత్నమ్మ తెలిపారు. శనివారం స్వచ్ఛాంధ్ర–స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా బుచ్చినాయుడుకండ్రిగలో ఆమె అధికారులతో కలసి గ్రామంలోని వీధులలో ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటి, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలను ఆ శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహణతో పర్యావరణానికి అనేక నష్టాలను కలిగించడమే కాకుండా జల, భూ కాలుష్యం జరుగుతుందన్నారు. ఈ దుష్పరిణామాలను అడ్డుకోవాలంటే పౌరులు ఈ వ్యర్థాల నిర్వహణ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్లు పాడైపోయిన తర్వాత పడేయడంతో వాటి బ్యాటరీలు విచ్ఛిన్నం అవుతున్నాయన్నారు. అవి నేలలో కలిసి జీవరాశులకు హాని చేస్తున్నాయన్నారు. స్వచ్ఛతతోనే వ్యాధులు దూరమవుతాయని తెలిపారు. మొక్కలను నాటడంతో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, ఏపీఎం మున్నెయ్య, గ్రామ కార్యదర్శి పెంచలయ్య, యోగా గురువు సురేష్‌నాయుడు, సర్పంచ్ వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ భవిష్యత్తుకు శాపం కాకూడదు


మాట్లాడుతున్న జడ్జి రాఘవేంద్ర

నారాయణవనం: విద్యార్థి దశలో ర్యాగింగ్ భవిష్యత్తుకు శాపంగా మారకూడదని సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. స్థానిక సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సును జ్యుడీషియల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించాయి. లీగల్ సర్వీసస్ సెల్ చైర్మన్, జడ్జి రాఘవేంద్ర సదస్సులో మాట్లాడుతూ టీనేజ్ విద్యార్థులు హద్దు మీరని సరదాతో పాటు బాధ్యతను గుర్తించాలని అన్నారు. ర్యాగింగ్ చేసినట్లు రుజువైతే తీవ్రతను ఆధారంగా ఆరు నెలల నుంచి 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష పడటమే కాకుండా భవిషత్తును కోల్పోతారని హెచ్చరించారు. కళాశాలలో యాంటీ ర్యాగింగ్ సెల్‌ను ఏర్పాటు చేసి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కళాశాల యాజమాన్యంతోపాటు పోలీసులపై ఉందని చెప్పారు. ఎస్‌ఐ రాజశేఖర్ మాట్లాడుతూ తమ పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తల్లిదండ్రులు గొప్ప కలలతో చదివిస్తున్నారని, ప్రతి విద్యార్థీ ఈ విషయం గుర్తించుకోవాలన్నారు. సీనియర్లు, జూనియర్లు సోదర భావంతో మెలిగితే ర్యాగింగ్‌కు అవకాశం ఉండదన్నారు. కళాశాల విద్యను భవిష్యత్తు నిర్మాణానికి పోటీ పడాలే తప్ప ర్యాగింగ్‌కు అవకాశం ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్‌బాబు, ప్రిన్సిపాల్ల మధు, జనార్దనరాజు, అధ్యాపకులు, ఇంజినీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందించాలి

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పెంపొందించేలా బోధించాలని ఎంఈఓ మునిసుబ్రమణ్యం అన్నారు. శనివారం మండలంలోని నెలవాయి, బుచ్చినాయుడుకండ్రిగ, పల్లమాల జెడ్పీ ఉన్నత పాఠశాలల క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయులకు శనివారం మధ్యాహ్నం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.

అడుగుకో మడుగు

ఏర్పేడు: వర్షంతో గ్రామీణ రోడ్లు గుంతలమయంగా మారి చిన్నపాటి మడుగులను తలపిస్తున్నాయి. మండలంలోని చెల్లూరులో రోడ్లు బురద గుంతలను తలపిస్తున్నాయి. వాహనచోదకులు, పాదచారులు ఈ రోడ్లపై ప్రయాణించాలంటే నానా అగచాట్లు పడుతున్నారు. అడుగు, తీసి అడుగు పెట్టే లోపే మడుగులను తలపించే లాగా నీటి గుంతలు దర్శనమిస్తుండడంతో ప్రయాణికుల పాట్లు వర్ణనాతీతం. మండలంలోని బండారుపల్లి రైస్‌మిల్లు వీధిలో వర్షపునీరు ఎటూ వెళ్లే మార్గం లేకుండా వీధుల్లోనే నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఈ మురుగునీటిలో దోమలు వ్యాప్తి చెందడంతో విషజ్వరాలు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.







బండారుపల్లిలో వీధుల్లో నిలిచిపోయిన వర్షపునీరు, చెల్లూరులో రోడ్ల దుస్థితి